క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, జనవరి 13: యువత క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, వారి ప్రాంతానికి మంచి గుర్తింపు తెవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో రెండో రోజు ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఆయన కబడ్డీ ఆడి ఉత్సాహపర్చారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కబడ్డీ అంటే తనకెంతో ఇష్టమన్నారు. పాలకుర్తి అంటేనే కబడ్డీ.. కబడ్డీ అంటేనే.. పాలకుర్తి అనేలా పేరు తీసుకురావాలన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న యువ చైతన్య యూత్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. క్రీడాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, యువ చైతన్య యూత్ అధ్యక్ష్య కార్యదర్శులు ఎడవెల్లి సోమేశ్వర్, ఎలమకంటి సందీప్, కారుపోతుల వేణు, కాటబత్తిని రమేశ్, వీరమనేని హనుమంతరావు, కూటికంటి నరేశ్, దేవగిరి రామన్న, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు గాండ్ల మల్లికార్జున్, పాము శ్రీనివాస్, బెల్లి సోమయ్య పాల్గొన్నారు.

'ఆలేటి ఎల్లవ్వ' జాతరకు ఆహ్వానం..

ఈ నెల 16వ తేదీన బమ్మెర శివారులో జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు రావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లిని బీఆర్ఎస్ నాయకులు ఆహ్వానించారు. ఆనంతరం మల్లంపల్లిలో పార్టీ కార్యకర్త సానిక మల్లేశ్ తల్లి కొమురమ్మ మృతి చెందగా ఎర్రబెల్లి నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొడకండ్ల, జనవరి 13 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నాడు పాఠాలు బోధించిన గురువులను సన్మానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇల్లు అమ్మబడును

184 గజాల ఇంటి స్థలంలో 104 గజాల RCC Building 3 రూమ్స్ ఒకదానిలో అటాచ్ బాత్‌రూం, హాల్-స్టోర్ రూమ్. మిగిలిన 80 గజాలలో Open place. రెండు వైపుల నుండి దారి, Two Side Water Tap. సంప్రదించవలసిన చిరునామా: Machli Bazar, Jhanda, Hanamkonda.
9618328009
8919869665

డాక్యుమెంటు పోయినది

కానాల శ్రీకాంత్, S/o. వీరన్న, R/o. H.No. 11-16-95/G/103, కాశిబుగ్గకు చెందిన వారి ప్లాటు ఏనుమాముల శివారులోని మణికంఠ కాలనీ, రోడ్ నెం. 7, ప్లాట్ నెం. 22, డాక్యుమెంటు నెం. 1735/1982 మండిబజార్ ప్రాంతంలో పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.
9866732935

అంజనా హోమియో క్లినిక్

★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

LEASE/ RENT

★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

CHANGE OF NAME

★I, SHWETHA BINDU MASHETTI, R/o. H.No. 11-14-134, Manikanta Green Homes Apartment, Kasibugga, Warangal-506 002, T.S. Changed My Name as SWETHA GUNDA, W/o. Raghuram Gunda.
NT-319336

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేంద్రం కులగణన చేపట్టాలి

- అన్నివర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం/రఘునాథపల్లి, జనవరి 13 : దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కులగణన చేపట్టాలన్నదే బీఆర్ఎస్ ప్రధాన డిమాండ్ అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తద్వారా పేదల వివరాలు తెలుసుకుని సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. శనివారం మండల కేంద్రంలో కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాలకు నివాళులర్పించి మాట్లాడారు. సామాజికంగా కురుమలు అధిక సంఖ్యలో ఉన్నా యాదవుల్లో తమను చేర్చుతూ రాజకీయ పదవుల్లో వారికే ప్రాధాన్యమిస్తున్నారనే ఆరోపణలున్నాయని కడియం శ్రీహరి తెలిపారు. సామాజిక న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని ఆయన కోరారు. ఉద్యమ నేత కేసీఆర్‌తోనే తెలంగాణలో కులాలకు గుర్తింపు వచ్చిందని, కురుమ సామాజిక వర్గానికి పదవుల్లో ప్రాధాన్యం లభించిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలున్నాయని వచ్చానని, తీరా చూస్తే ఖాళీ బిందెలున్నాయని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో గొర్రెల పంపిణీ చేపట్టాలి

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోనూ గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని, దీనిని వెంటనే అమలు చేయాలని కడియం శ్రీహరి కోరారు. ప్రతిపక్షంలో ఉన్నా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమాల్లో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, జీడికల్ దేవస్థాన చైర్మన్ సానికె మధు, కురుమ సంఘం నాయకులు బేజాడి బీరప్ప, జనగామ పట్టణ అధ్యక్షుడు బాల్దె మల్లేశం, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, కోపా అధ్యక్షుడు కర్రె కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు మల్గ శ్రీశైలం, నాయకులు బండ చంద్రమౌళి, ఒగ్గు రవి, గవ్వల మల్లేశం, చౌదరపెల్లి శేఖర్, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, ఏదునూరి వీరన్న, చౌదరపెల్లి విజయభాస్కర్, దూసరి గణపతి, బొల్లంపెల్లి నాగేందర్, బోయిని రాజు, కేమిడి వీరసాయిమల్లేశ్, కేమిడి వెంకటేశ్, మల్లేశం పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుల సంక్షేమానికి కృషి

ఒగ్గు కళాకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఒగ్గు కళాకారుల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం రఘునాథపల్లి మండలం కోడూరులో ఆవిష్కరించారు. ఈ శ్రీహరి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న బీఆర్ఎస్ పాలనలో ఒగ్గు కళాకారుల సంక్షేమానికి ఉద్యమ నేత కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కళాకారులకు పెన్షన్, ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు సహకారం అందిస్తానన్నారు. ఇప్పటికే లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించామని గుర్తు చేశారు. కోడూరులో కమ్యూనిటీ హాల్ అసంతృప్తిగా ఉందని, మరిన్ని నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరగా రూ.3లక్షలు కేటాయిస్తున్నట్లు శ్రీహరి తెలిపారు. జిల్లా కేంద్రమైన జనగామలో ప్రముఖ ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య స్మారకార్థం కళాకారుల కోసం భవన నిర్మాణం చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్, ఒగ్గు కళాకారుల రాష్ట్ర కార్యదర్శి ఒగ్గు రవి, నాయకులు మారుజోడు రాంబాబు, మల్కపురం లక్ష్మయ్య, లోనె శ్రవణ్ కుమార్, జోగు గట్టయ్య, ధర్మయ్య, పాపయ్య, యాదయ్య, జంగిడి సిద్ధులు, జీడికంటి రాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : విజేతలకు బహుమతులు అందిస్తున్న షబానా

స్టేషన్‌ఘన్‌పూర్ : సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

తమ్మడపల్లి(జీ)లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

జఫర్‌గఢ్, జనవరి 13 : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లి(జీ)లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షబానా హాజరై విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకి సంక్రాంతి పండుగ అని అన్నారు. కార్యక్రమంలో ఉష, రమ, శృతి, అనూష, జమున, అఖిల, నుస్రత్ పాల్గొన్నారు.

రేపు స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో..

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జంట పట్టణాలైన స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లిలో ఈ నెల 15న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ అండ్ కల్చర్ క్లబ్ అధ్యక్షుడు అక్కినపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య తెలిపారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎప్పటిలాగే ఈ నెల 15న స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో మహిళలు తమ ఇళ్ల ముందు వేసిన ముగ్గులను పరిశీలించి 16న విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో క్లబ్ కన్వీనర్ ఉబ్బని మల్లేశం, సలహాదారులు యంజాల ప్రభాకర్, ఖాజామోహినొద్దీన్, కోశాధికారి గోలి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు యాకూబ్‌పాషా, డాబర్ రమేశ్, దారం రాజు పాల్గొన్నారు.

వెల్దండలో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

నర్మెట, జనవరి 13: అయోధ్యలోని రామమందిరం నుంచి రామభక్తులు తీసుకొచ్చిన అక్షింతలను మండలంలోని వెల్దండలో శనివారం వీహెచ్‌పీ, భజన మండలి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి మందిరం ఫొటోను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు శాతెల్లి రాజు, వంగ రవి, బిజ్జ గోవర్ధన్, వడ్డెపల్లి క్రాంతి, బొల్లం అవినాష్, కిరణ్, శ్రీకాంత్, వెంకటేశ్, మోహన్, వినయ్, రాజు, నవీన్, గణేశ్, ప్రవీణ్, వాసు, వేద పండితుడు ప్రణయ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఉష

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : షూటింగ్ బాల్ సీనియర్ విభాగంలో స్టేషన్‌ఘన్‌పూర్ మైనార్టీ గురుకుల పాఠశాల పీఈటీ మాలోత్ ఉష జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెల 31న తొర్రూరులో జరిగిన క్రీడాకారుల ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపిన ఉష జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 12నుంచి 14వ తేదీ వరకు విజయవాడలో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉషకు అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షుడు మంద రమేశ్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాశ్, సభ్యులు రజాక్‌యాదవ్, సుధాకర్‌నాయక్, పీఈటీలు సుధాకర్, రాజు, సఫర్, చందర్, దిలీప్, అజయ్ శుభాకాంక్షలు తెలిపారు.



సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ నూతన పాలకవర్గం

సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక

చిల్పూరు, జనవరి 13 : మండలంలోని శ్రీపతిపల్లి-కొండాపూర్ గ్రామాల మధ్య జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు నూతన కమిటీని శనివారం గ్రామస్తులు ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి మరోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదేవతల జాతరకు పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ఇందుకోసం వసతులు కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి రంగు రమేశ్‌గౌడ్, కార్యదర్శులు మోతె మహేశ్, మోతె అనిల్, కోశాధికారి పులి సంపత్, కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి గాలి రాజు, సభ్యులు గుగులోత్ దేవేందర్, నరాల పొతరాజు, ముఖ్య సలహాదారులు గుగులోత్ రాజు, లోడెం అశోక్, పిట్టల బాలకృష్ణ, శివరాత్రి రమేశ్, కొండ తిరుపతి, పాలబోయిన రాజు, కే దేవేందర్ పాల్గొన్నారు.

కొత్తకొండ వీరభద్రుడికి లక్ష బిల్వార్చన

భీమదేవరపల్లి, జనవరి 13 : కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలిహరణ పూజలు చేసిన అనంతరం మూడు ఆకులు కలిగిన బిల్వాలతో స్వామివారికి అలంకరించారు. ఆలయ ఈవో కిషన్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, రాంబాబు, వీరభద్రయ్య, శరత్‌చంద్ర, సిబ్బంది సంజీవరెడ్డి, రామకృష్ణారావు, మల్లారెడ్డి, రాజయ్య, సందీప్ పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన పూజలో పాల్గొన్న ఈవో కిషన్‌రావు దంపతులు

చిన్నపెండ్యాల నుంచి సంగీత..

చిల్పూరు, జనవరి 13 : జాతీయ స్థాయి ఘాటింగ్ బాల్ పోటీలకు మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన దుడేల సంగీత ఎంపికైంది. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల పీఈటీ వంశీకృష్ణ శనివారం తెలిపారు.

వీరశైవ లింగాయత్ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీను

పాలకుర్తి జనవరి13: వీరశైవ లింగాయత్(లింగ బలిజ) సంఘం యూత్ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని బమ్మెరకు చెందిన కొండ శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప, అధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్, జాతీయ కమిటీ సభ్యులు కోటగిరి శివప్ప, శెట్టి శివకుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆనంతరం శ్రీను మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేశ్‌పాటిల్, కోశాధికారి కల్లపల్లి రాచప్ప, పటోళ్ల శివచరణ్, రఘు, కడపల్ల సోమేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

చిల్పూరు, జనవరి 13 : మండలంలోని పల్లగుట్టకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుంచాల వెంకటయ్య, అంజయ్య తల్లి మల్లమ్మ (75) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో సొసైటీ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, ఉపసర్పంచ్ బత్తిని శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎనగందుల రత్నాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, దేవస్థాన డైరెక్టర్ కుంచాల సంపత్‌రాజ్, వార్డు సభ్యుడు కుంచాల రాజుయాదవ్, కన్నబోయిన మల్లేశ్‌యాదవ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండీ రఫీ, ఎస్సీసెల్ అధ్యక్షుడు గుర్రం యాదగిరి, చిర్ర సుధాకర్‌గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎస్సై

బచ్చన్నపేటలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై సతీశ్

బచ్చన్నపేట, జనవరి 13 : చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, ఇందుకోసం పట్టుదలతో కృషి చేయాలని ఎస్సై కంకల సతీశ్ అన్నారు. శనివారం మండలంలోని మన్‌సాన్‌పల్లిలో వాలీబాల్ పోటీలను, మండల కేంద్రంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఓటమిని గుణపాఠంగా స్వీకరించి భవిష్యత్‌లో విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి, నాయకులు గీస సందీప్, పంజాల శ్రీధర్‌గౌడ్, ప్రకాశ్, రవీందర్‌రెడ్డి, ఆనంద్, అజయ్, అరవింద్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం..

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలం లక్ష్మాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నూకల మహేశ్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, ఇమ్మడి లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నర్మెట, జనవరి 13 : కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు గోపగోని యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జొన్నగోని శ్రీనివాస్, టీసీఎస్ అధ్యక్షుడు గోపగోని శ్రీధర్, నాయకులు చెక్కిళ్ల వెంకటేశ్వర్లు, గోపగోని ముకుందం, బైరు యాదగిరి, సతీశ్, బాలయ్య, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

ఏసీపీ శ్రీనివాస్‌రావు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి చూపడంతోపాటు రాణించాలని ఏసీపీ శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని చాగల్లులో కబడ్డీ అసోసియేషన్ అనుమతితో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో భాగంగా రెండో రోజు శనివారం ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు, యువత ముందుకెళ్లాలని కోరారు. తద్వారా తల్లిదండ్రులు, గురువులు, పుట్టిన ఊరుకు గుర్తింపు తీసుకరావాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండి పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఉప సర్పంచ్ పొన్న రజితా రాజేశ్, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, సభ్యులు అన్నెపు కుమార్, సుధాకర్, ప్రభాకర్, సాయి రమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి టీషర్టులను అందించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత ఆన్‌లైన్ గేమ్స్‌పై చూపుతున్న ఆసక్తి చూపడం లేదన్నారు. గ్రామీణ క్రీడలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలువాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రీధర్, పల్లె ప్రభుదాస్, ప్రజ్ఞాపురం నర్సింహులు, కన్నెబోయిన రామకృష్ణ, రాజు, సంపత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : సీఐ

నర్మెట : క్రీడలు క్రమశిక్షణతోపాటు మానసికోల్లాసానికి దోహదపడుతాయని నర్మెట సీఐ

నర్మెటలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ సాయి రమణ

ఉప్పగల్లులో క్రికెట్ కిట్ల పంపిణీ

ఉప్పుగల్లులో క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

జఫర్‌గఢ్ : క్రికెట్ క్రీడాకారుల కోసం మండలంలోని ఉప్పుగల్లు జీపీ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాదెపాక సువర్ణాఅయోధ్య, వైస్ఎంపీపీ కొడారి కనకయ్య మాట్లాడారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. యువకుల్లో స్నేహభావాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు దోహదపడుతాయని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, ఉపసర్పంచ్ నాయిని నరేశ్ పాల్గొన్నారు.